# నాడీ వ్యవస్థ

1. మెదడు, అవయవాలను సమన్వయ పరిచేది?
జ. నాడీమండలం

2. మెదడు, వెన్నుపాము ఉండే నాడీ మండలం?
జ. కేంద్ర నాడీ మండలం

3. శరీర బరువులో కపాలం ఎంత శాతం?
జ. 2

4. మెదడు బరువు?
జ. 1350 గ్రా

5. మానవుని మెదడులోని నాడీ కణాల సంఖ్య?
జ. 10 బిలియన్‌లు(వెయ్యి కోట్లు)

6. మెదడు చుట్టూ ఉండే పొరలను ఏమంటారు?
జ. మెనింజిస్

7. అఘాతాల నుంచి మెదడును రక్షించే ద్రవం?
జ. మస్తిష్కమేరు ద్రవం

8. మెదడులో అతిపెద్ద భాగం?
జ. మస్తిష్కం

9. పెద్దమెదడు మస్తిష్కం బరువు?
జ. 995 గ్రాములు

10. చూడటానికి, వినడానికి, స్పర్శకి, రుచికి ఉన్న కేంద్రాలు?
జ. జ్ఞాన కేంద్రాలు

11. మెదడులో అతి చిన్న భాగం?
జ. మజ్జా ముఖం

12. మెదడు నుంచి వచ్చే కపాల నాడుల సంఖ్య?
జ. 12 జతలు

SAKSHI

13. వెన్ను నాడుల నుంచి వచ్చే వెన్నునాడుల సంఖ్య?

జ. 31 జతలు

14. కండర చలనాలను సంధాన పరిచేది?

జ. అనుమస్తిష్కం

15. అసంకల్పిత ప్రతీకార చర్యలు దీని ఆధీనంలో ఉంటాయి?

జ. మజ్జా ముఖం

16. పరధీయ నాడీ వ్యవస్థలో ఉండే నాడులు?

జ. కపాల నాడులు, వెన్నునాడులు, శరీరంపై నాడులు

17. ప్రచోద నాలను జ్ఞానేంద్రియాల నుంచి మెదడుకు తీసుకొని పోయేనాడులు?

జ. జ్ఞాన నాడులు

18. ప్రచోదనాలను మెదడు, వెన్నుపాము నుంచి కండరాలకు తీసుకొనిపోయే నాడులు?

జ. చాలకనాడులు

19. నాడీ కేంద్రాల వల దేనిలో ఉంటుంది?

జ. స్వయం చోదక నాడీ వ్యవస్థలో

20. అసంకల్పిత చర్యలు ఏ నాడుల ఆధీనంలో ఉంటాయి?

జ. స్వయం చోదిత నాడీ వ్యవస్థ

21. శరీరాంగాలు చేసే పనుల వేగాన్ని పెంచేది?

జ. సహానుభూత నాడీవ్యవస్థ

22. నాడీ మండల నిర్మాణాత్మక ప్రమాణం?

జ. న్యూరాన్‌లు

23. న్యూరాన్లోని భాగాలు?

జ. 3

24. నాడీ కణదేహ భాగం?

జ. సైటాన్

25. నిస్సల్ కణికలు ఉండే భాగం?

జ. సైటాన్

26. ఆక్జాన్ క్రమంలో మధ్యలో అనాచ్ఛాదంగా ఉండే ప్రదేశాలు?

జ. రన్వీర్ కణుపులు

27. సైటాన్ నుంచి ఏర్పడిన జీవపదార్థ నిర్మాణాలు?

జ. డెండ్రైట్స్

28. శరీరం మీద పని చేసే వివిధ శక్తులను ఏమంటారు?

జ. క్షోభ్యతలు

29. బాహ్య కార్యకలాపాలు లేని విరామ స్థితిని ఏమంటారు?

జ. నిద్ర

30. ఆక్జాన్‌పై కప్పిఉన్న తొడుగు?

జ. ఆచ్ఛాదనం(మయలీన్ తొడుగు)

31. నాడీ కణాలకు పోషక పదార్థాలను అందించేది?

జ. గ్లియల్ కణాలు

32. నిస్సల్ కణిక వేటితో ఏర్పడింది?

జ. RNA, ప్రొటీన్లతో

33. ఏక్సాన్ నుంచి విద్యుత్ ప్రచోదనాలు బయటకు పోకుండా కాపాడేది?

జ. మైలిన్ తొడుగు

34. నాడీకణం ఉద్దీపనాలకు గురైన కణదేహానికి ఏక్సాన్‌కి మధ్య జంక్షన్ వద్ద ఉత్పత్తి అయ్యే కరెంట్?

జ. 0.005 volts లేదా 55 మిల్లీ వోల్ట్

35. పోలియో వంటి వ్యాధులతో వైరస్‌లు నాశనం చేసే నాడులు?

జ. చాలక నాడులు

36. శరీరానికి లోపల, వెలుపల జరిగే మార్పులను గ్రహించే వ్యవస్థ?

జ. నాడీ వ్యవస్థ

37. శరీరంలో టెలిఫోన్ వైర్లలా పనిచేసే నిర్మాణం?

జ. నాడులు

38. నాడీ కణంలోని ఏ భాగాన్ని నాడీపోగు అంటారు?

జ. ఏక్సాన్

39. సైనాప్స్ అంటే ఏమిటి?

జ. ఏక్సాన్‌లు, కండరాలు గ్రంథుల కణాలతోటి సంబంధం పెట్టుకునే భాగం

40. జ్ఞానాంగాల నుంచి మెదడు (లేదా) వెన్నుపాముకు వార్తలను తీసుకువెళ్లే నాడులు?

జ. అభివాహి నాడులు

41 జ్ఞానేంద్రియాల నుంచి వచ్చే నాడులు?

జ. జ్ఞాననాడులు

42. కాళ్లు, చేతులు ఏ నాడుల వల్ల కదులుతాయి?

జ. చాలకనాడులు

43. మెదడు వెన్నుపాముని కప్పుతూ ఉండే త్వచాలు?

జ. వరాశిక, లౌతికళ, మృద్వి

44. మెదడు, వెన్నుపాముల్లోని కణాలకు పోషకపదార్థాలను అందించేది?

జ. మస్తిష్క మేరుద్రవం

45. మెదడు ఉపరితలం మీద ఉండే ఎత్తపల్లాలు?

జ. గైరి – ఎత్తు ప్రాంతం, సల్సి – పల్లప్రప్రాంతం

46. ఏ భాగంలో కోపం, బాధ, ఆనందం వంటి భావావేశాల నియంత్రణ ఉంటుంది?

జ. ద్వారగోర్ధం

47. ఉష్ణాన్ని, ఆకలిని, దాహాన్ని భావావేశాలను నియంత్రించే కేంద్రాలు ఎక్కడ ఉన్నాయి?

జ. హైపోథాలమైట్

48. నాడీ వ్యవస్థలోని మొత్తం నాడుల సంఖ్య?

జ. 43 జతలు

49. కపాలనాడుల్లో ముఖ్యమైంది?

జ. పదవది(వేగస్)

50. వేగస్ నాడి పని?

జ. హృదయ స్పందనాన్ని, క్లోమ గ్రంథి స్రావాలను నియంత్రిస్తుంది

51. ప్రతీకార చర్యా చాపంలో ఉండేవి?

జ. గ్రాహకం → జ్ఞాననాడి → మధ్యస్థ నాడీకణం → చాలకనాడి → కండరం

52. మానవ శరీరం మొత్తం బరువులో మెదడు బరువు?

జ. 2 శాతం

53. మానవ శరీరం తీసుకునే మొత్తం ఆక్సిజన్‌లో మెదడు ఉపయోగించుకునేది?

జ. 20 శాతం

54. మెదడు దశబ్దాం ?

జ. 1990 – 2000

## శ్వాసక్రియ

55. ఉచ్ఛ్వాసం ప్రక్రియలో ఊపిరితిత్తుల్లో జరిగే మార్పు?

జ. గాలిలోని ఆక్సిజన్ ఊపిరితిత్తులకు చేరడం

56. కార్బన్ డై ఆక్సైడ్, నీటి ఆవిరితో మారిన గాలి ముక్కు ద్వారా బయటకు పోవడం?

జ. నిశ్వాసం

57. శ్వాసక్రియ అంటే?

జ. నిశ్వాసం, ఉచ్ఛ్వాసం రెండూ జరగడం

58. శ్వాసావయవాలు?

జ. ముక్కు, గాలిగొట్టం, ఊపిరితిత్తులు

59. మానవునిలో శ్వాసక్రియ ఎన్ని భాగాల ద్వారా జరుగుతుంది?

జ. 8

60. నాశికా రంధ్రాల్లో ఆవరించిన రోమాల ప్రయోజనం?

జ. ధూళిని నాశికా కుహరాల్లోకి పోనివ్వవు

64. ఆస్యకుహరాన్ని, నాశికా కుహరాన్ని వేరుచేస్తూ ఉండే అస్థిఫలకం?

జ. అంగిలి

62. ఆహార, శ్వాస మార్గాలకు కూడలి?

జ. గ్రసని

63. శబ్దపేటికకు మరోపేరు?

జ. స్వరపేటిక

64. వాయునాళం మొదటి భాగం?

జ. స్వరపేటిక

65. వాయునాళం రెండు గొట్టాలుగా విభజన చెంది శ్వాస నాళాలుగా మారే ప్రాంతం?

జ. ఉరఃకుహరం

66. ఊపిరితిత్తులపై ఉండే పొర ఊపిరితిత్తులకు హాని కలగకుండా రక్షణ ఇచ్చేది?

జ. ప్లూరా

67. ఆమ్లజనిరహిత(చెడు) రక్తాన్ని గుండె నుంచి ఊపిరితిత్తులకు చేర్చేది?

జ. పుపుస ధమని

68. వాయువుల మార్పిడి జరిగే భాగం?

జ. వాయుగోణుల్లో

69. ఊపిరితిత్తుల నుంచి మంచి రక్తాన్ని గుండెకు చేర్చేవి?

జ. పుప్పుస సిర

70. శ్వాస వ్యవస్థ కదలికల్లో పురుషుల్లో ప్రముఖ పాత్ర వహించేది?

జ. ఉదర వితానం

71. స్త్రీల్లో శ్వాసవ్యవస్థ కదలికల్లో ప్రముఖ పాత్ర వహించేది?

జ. పక్కటెముకలు

72. అప్పుడే జన్మించిన పిల్లల శ్వాసక్రియా రేటు?

జ. నిమిషానికి 32 సార్లు

73. 25 ఏళ్ల పురుషుని శ్వాసక్రియ రేటు నిమిషానికి ?

జ. 15 సార్లు

74. 5 ఏళ్ల పిల్లవాడి శ్వాసక్రియ రేటు?

జ. 26 సార్లు

75. నిమిషానికి 18 సార్లు శ్వాసక్రియ జరపడాన్ని ఏ వయసులో గమనించొచ్చు?

జ. 50 ఏళ్ల వయసులో

76. శ్వాసక్రియలో ఉరఃకుహర పరిమాణం పెరిగే సందర్భం?

జ. ఉచ్ఛ్వాస క్రియ జరిగేప్పుడు

77. శ్వాసక్రియ ఏ చర్య?

జ. ఉష్ణమోచక చర్య

78. ఆక్సీకరణ – భాక్సీకరణం దేనిలో జరుగుతుంది?

జ. శ్వాసక్రియలో

79. నాశికా కుహరాల్లోని శ్లేష్మస్తరం మీదుగా గాలి ప్రయాణించినప్పుడు తేమగా అవడానికి కారణం?

జ. దాని ఉష్ణోగ్రత, శరీర ఉష్ణోగ్రతకు సమానం అవుతాయి.

# మానవ శరీరంలో ప్రత్యుత్పత్తి

80. పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థలో ఉండే భాగాలు?

జ. జత ముష్కాలు, అనుబంధ గ్రంథులు, నాళాల వ్యవస్థ

81. శుక్రకణాలు, టెస్టోస్టిరాన్ అనే పురుష లైంగిక హార్మోన్‌లను ఉత్పత్తి చేసేది?

జ. ముష్కాలు

82. శుక్రకణాలు వేటిలో తాత్కాలికంగా నిల్వ ఉంటాయి?

జ. ఎపిడిడమిస్‌లో

83. శుక్రకణాలకు పోషక పదార్థాలను అందించే స్రావం?

జ. శుక్రం

84. శుక్రకణాలు చలించడానికి కావాల్సిన శక్తిని ఉత్పత్తి చేసేది?

జ. మైటో కాండ్రియా

85. శుక్రోత్పాదిక నాళికలు ఉండే అవయవం?

జ. ముష్కం

86. శుక్రకణానికి ఉండే ఎక్రోసోమ్ ఏ చర్యలో తోడ్పడుతుంది?

జ. ఫలదీకరణం

87. ఫోలికల్ స్టిమ్యులేటింగ్, ల్యూటినైజింగ్ హార్మోన్‌లను ఉత్పత్తి చేసే నిర్మాణం?

జ. పియూష గ్రంధి పూర్వలంబిక

88. స్త్రీ ప్రత్యుత్పత్తి వ్యవస్థలో శుక్రకణాలు ఎంతకాలం సజీవంగా ఉంటాయి?

జ. 2 లేదా 3 రోజులు

SAKSHI

89. ఏ నిర్మాణంలో గ్రాఫియన్ పుటికలుంటాయి?

జ. స్త్రీ బీజకోశం

90. కార్పస్ లూటియం నుంచి స్రవించే హార్మోన్?

జ. ప్రొజెస్టిరాన్, ఈస్ట్రోజన్

91. శుక్రకణ ఉత్పత్తిని ప్రోత్సహించే హార్మోన్‌లు?

జ. టెస్టోస్టిరాన్, FSH, LH

92. గ్రాఫియన్ పుటిక పెరుగుదలను ప్రోత్సహించేది?

జ. FSH(ఫోలికిల్ స్టిమ్యులేటింగ్ హార్మోన్)

93. పగిలిన పుటిక కార్పస్ లూటియంగా మారడాన్ని ప్రోత్సహించే హార్మోన్?

జ. ల్యూటినైజింగ్ హార్మోన్

94. అండం ఫాలోపియన్ నాళం నుంచి గర్భాశయంలోకి కదలడానికి తోడ్పడేది?

జ. శైలికలు(కుల్యాముఖము)

95. గ్రాఫియన్ పుటిక నుంచి అండం విడుదల కావడాన్ని ఏమంటారు?

జ. అండోత్సర్గం

96. ఫలదీకరణం జరిగేచోటు ఫాలోఫియన్ నాళం, అయితే పిండానికి పోషక పదార్థాలు అందజేసే పొర?

జ. పరాయువు

97. పిండం చుట్టూ ఓ కోశం నిర్మాణంగా ఏర్పడిన పొర?

జ. ఉల్బం

98. పిండం లైంగికత్వం నిర్ధారించడానికి ఎంతకాలం పడుతుంది?

జ. 6వ వారం

99. పిండం, తల్లి నుంచి కణాలు కలిసి ఏర్పడిన కణజాలం?

జ. జరాయువు

100. గర్భధారణ జరిగిన పిండాన్ని భ్రూణం అని ఎప్పటి నుంచి అంటారు?

జ. 3వ నెల నుంచి

101. ప్రభుత్వం వివాహ వయస్సును స్త్రీలకు 18, పురుషులకు 21 సంవత్సరాలుగా ఏ చట్టం ప్రకారం నిర్ధారించింది?

జ. 1978 బాల్యవివాహాల అదుపు చట్టం